## అనుమానాస్పద మృతి కాదు హత్యే..

**ఉప్పల్:** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత నెల 23న అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న కేసు మిస్టరీ వీడింది. అనుమానాస్పద మృతి కాదు హత్యగా పోలీసులు నిర్ధారించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి విలేకరులు సమావేశంలో వెల్లడించారు. సంగారెడ్డి, నల్లంపల్లి గ్రామానికి చెందిన బ్యాగరి లాలయ్య(40) వృత్తి రీత్యా కూలీ. కూలీ పని ముగించుకున్న తరువాత మద్యం సేవించి వచ్చి ఉప్పల్ మెట్రో స్టేషన్ ఫుట్ పాత్‌పై నిద్రించేవాడు. గత నెల 23న ఉప్పల్ మెట్రో స్టేషన్ కింద బ్యాగరి లాలయ్య అపస్మారక స్థితిలో ఉన్నాడన్న సమాచారం అందుకున్న పోలీసులు బాధితున్ని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 27న మృతి చెందాడు.

- మృతుడి సోదరి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు ఏసీపీ తెలిపారు. కాగా పోస్టు మార్టం రిపోర్టులో మాత్రం లాలయ్యది సాధారణ మృతి కాదని శరీరం లోపల బయట గాయాలున్నాయని ఇది హత్య అని డాకర్లు తేల్చారు. దీంతో అప్రమత్తమైన ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి సీసీ పుటేజీల ద్వారా ఆరా తీయగా సూర్యాపేట జిల్లా కుమ్మరిగూడ ప్రాంతానికి చెందిన బెల్లి రమేష్(37) కూలితో లాలయ్య పలు మార్లు గొడ పడ్డాడని దాన్ని మనస్సులో పెట్టుకున్న రమేష్ మద్యమత్తులో లాలయ్యను చితక బాదడంతో అపస్మారక స్థితిలో చేరుకోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడని పోలీసులు గుర్తించి రమేష్‌ను అదుపులోకి తీసుకుని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## గంజాయి మొక్కలు పెంచిన యువకుడి అరెస్ట్

**మల్కాజిగిరి:** మత్తుకు బానిసై ఏకంగా గంజాయి మొక్కలనే పెంచాడో యువకుడు. ఆ యువకుడని మల్కాజిగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ బి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం .. ఈస్ట్ ఆనంద్‌బాగ్‌కు చెందిన వెంకటరాజు(19) గంజాయి బానిసై ఏకంగా రైల్వే ట్రాక్ సమీపంలో గంజాయి మొక్కలు పెంచడం మొదలుపెట్టాడు. విశ్వశనీయ సమాచారం మేరకు వెంకటరాజుకు అదుపులోకి తీసుకొని రెండు గంజాయి మొక్కలను స్వా. దీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

## పోగొట్టుకున్న 16 సెల్‌ఫోన్ల అప్పగింత

**ఉప్పల్:** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న, లేదా దొంగిలించబడిన 16 సెల్‌ఫోన్‌లను ఉప్పల్ పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి తెలిపారు. వీటి విలువ దాదాపుగా రూ. 3 లక్షల 20 వేల వరకు ఉంటుందన్నారు. సీఐఆర్ పోర్టల్ సపోర్టుతో పోయిన సెల్‌ఫోన్‌లను డాటా ద్వారా రికవరీ చేసినట్లు డీఐ రామలింగారెడ్డి తెలిపారు.

## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

**ఉప్పల్:** జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలను దొంగిలించిన పాత నేరస్తుడిని ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ చక్రపాణి తెలిపారు. అంబర్‌పేట ప్రేమ్‌నగర్ ప్రాంతానికి చెందిన ముజావత్ శంకర్ నగర పరిధిలో పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో పలుమార్లు ద్విచక్ర వాహనాలను దొంగిలించి పోలీసులకు పట్టుబడి జైలుకు వెళ్లొచ్చాడు. జైలు నుంచి వచ్చినా మారకుండా అదేవిధంగా ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న శంకర్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

## గంజాయి విక్రేత రిమాండ్

**ఉప్పల్:** ఇతర రాష్ట్రం నుంచి గంజాయి తీసుకొచ్చి చిలుకానగర్‌లో విక్రయించడానికి ప్రయత్నించిన వ్యక్తిని ఉప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి విదితమే. నిందితున్ని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలు ఏసీపీ చక్రపాణి తెలిపిన ప్రకారం... ఒరిస్సా ప్రాంతానికి చెందిన లోక్‌నాథ్ ప్రదాన్(19) నాచారంలోని ఓ ఫార్మా కంపెనీలో ప్యాకింగ్ బాయ్‌గా పని చేస్తున్నాడు. రెండు నెలల క్రితం ఒరిస్సాకు వెళ్లి తిరిగి వస్తూ తన వెంట రెండు కిలోల గంజాయి తీసుకొచ్చాడు.

- గంజాయిని విక్రయించే క్రమంలో చిలుకానగర్‌లో పోలీసులకు చిక్కాడు. దీంతో నిందితున్న అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఇతని వద్ద నుంచి రెండు కిలోల గంజాయి, సెల్ ఫోన్‌ను స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఒరిస్సా ప్రాంతంలో లోక్‌నాథ్‌కు గంజాయి విక్రయించిన వ్యక్తి మిథున్‌ను కూడా పట్టుకోవడానికి ప్రత్యేక బృందం వెళ్లిందని తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు చిరంజీవి, మధుసూదన్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వారికి పారితోషికం అందించి సన్మానించారు.

## మెట్రో పార్కింగ్ ఫీజు వసూలు నిలిపేయాలి

**ఉప్పల్:** నాగోల్, మియాపూర్ మెట్రో పార్కింగ్ ఏరియాలో ఉచిత పార్కింగ్ తీసివేసి అక్టోబర్ 6 నుంచి పెయిండ్ పార్కింగ్ వసూలు చేస్తామని ఎల్అండ్‌టీ సంస్థ ప్రకటించింది. ఈ ఆలోచనను విరమించుకోవాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ ప్రదీప్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కోట రమేష్, వెంకటేష్, ఏఐవైఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా అక్టోబర్ 5వ తేదీ నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్ల వద్ద ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

## పాఠశాలకు 100 సీలింగ్ ఫ్యాన్ల అందజేత

**కుషాయిగూడ:** లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ 320 హెచ్‌లోని తిలక్ రీజియన్, పటేల్ రీజియన్ సంయుక్తాధ్వర్యంలో కీసరాలోని మేజె పీటీబీసీ హైస్కూల్‌కు 100 సీలింగ్ ఫ్యాన్‌లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా లయన్ విశ్వేర్‌రావు, లయన్ వైఎందర్ హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగామ్ కన్వీనర్ లయన్ ఎంవీ సుబ్బారావు, గోపాల్‌రావు, రమణ, రావు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యం

**రామంతాపూర్:** భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా జలమండలి ఆధ్వర్యంలో చేపట్టిన 90 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా బుధవారం డివిజన్ పరిధిలోని ప్రగతినగర్‌లో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి కాలనీలో, బస్తీల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలని నిర్ణయించామన్నారు. అదే విధంగా 90 రోజుల కార్యాచరణలో భాగంగా భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్లను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేపడతామని ఆమె తెలిపారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలి

**అల్వాల్:** మచ్చబొల్లారం డివిజన్ బర్మాపేట్ బస్తీలో మౌళిక సదుపాయాలు కల్పించాలని బస్తీలోని దళిత బడుగు, బలహీన వర్గాల సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. కాలనీలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి స్పందించి ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే కమిషనర్ ఆదేశాలతో పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో శివంకర్, శ్యామ్‌రావు, గణేష్, చందర్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలి పూల బతుకమ్మ శోభ


బతుకమ్మలతో అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు


బతుకమ్మలతో నాచారం కార్పొరేటర్ శాంతి తదితరులు

ఎంగిలి పూల బతుకమ్మ సంబురాలు బుధవారం సాయంత్రం ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో వైభవంగా ప్రారంభమయ్యాయి. తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను తయారు చేశారు. పూజలు చేసిన అనంతరం ఇళ్ల ముందు బతుకమ్మను కొనియాడుతూ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను కొలనులను నిమజ్జనానికి తీసుకెళ్లారు. మహిళలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు.

– ఉప్పల్- మల్కాజిగిరి జోన్ బృందం


ఉప్పల్ మిని శిల్పారామంలో బతుకమ్మ సంబరాల్లో భాగంగా నిర్వహించిన కూచిపూడి నృత్యం


మారుతీనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న కార్పొరేటర్ గున్నాల సునీతా శేఖర్


విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు


విజయ స్కూల్ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు కొల్లి మాధవి


ఉప్పల్ మిని శిల్పారామంలో హస్తకళల ఉత్పత్తుల స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

# మూసీ బాధితులకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**రామంతాపూర్:** భగాయత్ మూసీ పరివాహక బఫర్ జోన్ వాసులకు అండగా ఉండి వారికి బీఆర్ఎస్ పార్టీ తరపున న్యాయపరంగా పోరాటం చేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం రామంతాపూర్ మూసీ పరివాహక బఫర్ జోన్‌లో నివసించే వారి గృహాలను పరిశీలిస్తూ విస్తృతంగా పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పేదలు, మధ్య తరగతి ప్రజలు పైసా పైసా కూడా పెట్టుకుని స్థలాలు కొని ఇల్లు కట్టుకున్న వారిపై ప్రభుత్వం కక్ష కట్టి ఇళ్లు కూలగొడతాం అని అనడం దారుణమని అన్నారు.

- బఫర్ జోన్‌లో ఉన్న ప్రజల ఇండ్లను వదిలేసి మూసీ నదిని సుందరీకరణ చేసుకోవచ్చుని ఆయన అన్నారు. బఫర్ జోన్ వాసులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైన ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే వచ్చి మీకు అండగా ఉంటానని భరోసా నిచ్చారు. ఈ కార్యకరమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్‌రెడ్డి, సర్వబాబు యాదవ్, గంధం నాగేశ్వర్‌రావుతో పాటు స్వామి జాంగీర్, నరసింహారెడ్డి, సూరం శంకర్, చాంద్‌పాషా, నర్సింగరావు, నరేష్, సంధ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



### నిధులు మంజూరు చేయాలని వినతి

**మల్లాపూర్:** నాచారం ఓల్డ్ విలేజ్‌లో సీసీ రోడ్డు పనులకు రూ.30.50 లక్షల మంజూరై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రద్దు అయ్యిందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మరిన్ని నిధులు మంజూరు చేసి సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెనోఖర్ కోరారు. ఈ కార్య క్రమంలో నమలికొండ భూపాల్‌రెడ్డి, గంధం నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా దసరా సరదా శక్తి నవరాత్రి అవార్డ్స్

**ఉప్పల్:** ఈ శక్తి ఐపీలె స్టేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ శిల్పారామం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన దసరా సరదా శక్తి నవరాత్రి అవార్డ్స్ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ డైరెక్టర్ కొరియోగ్రాఫర్ సుచిత్ర చంద్రబోస్, మల్లారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రీతి రెడ్డిలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేవలం మహిళల కోసం ఈ లాంటి కార్యక్రమాలు నిర్వహించడంపై హర్షణీయమని అన్నారు. రూ.4లక్షల విలువ చేసే బహుమతులను గెలుచుకునే పలు కార్యక్రమాలను రూపొందించినట్లు నిర్వాహకులు ప్రముఖ నటులు కేవీ ప్రదీప్ తెలిపారు. లక్కీ చాన్స్, తంబోల, ఫిలీం క్విజ్, లక్కి డిప్, ట్రేజర్ హంట్ లాంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన 9 మంది మహిళలకు నవరత్న అవార్డులను ప్రదానం చేశారు.



### ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని

# డబ్బులు కాజేసిన వ్యక్తులు రిమాండ్

### ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్ చూపించి రూ 8లక్షలు కాజేసిన వైనం

**మేడిపల్లి:** రాజకీయ పలుకుబడి వుందని ప్రభుత్వ, రెవెన్యూ శాఖల్లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసి డబ్బులతో ఉడాయించిన పలువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంగటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మేడిపల్లి విహారిక కాలనీలో నివాసముంటున్న గోపాల్‌కు తన స్నేహితులైన నగరంలోని వనస్థలిపురానికి చెందిన బూసి ప్రవీన్‌రెడ్డి(25), సాయి(25), శాలిబండకు చెందిన కిరన్ కుమార్‌రెడ్డి(38), ఈసీఐఎల్‌కు చెందిన వంచ ప్రవీన్, వేణు, సంజీవ్‌లు కలిసి రాజకీయ నేతలతో పరిచయం ఉందని గోపాల్‌తో తన భార్యశ్రావణికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని మాయమాటలు చెప్పాడు.

- నమ్మించి కొన్ని రోజుల తర్వాత ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్‌ను ప్రభుత్వ అపాయింట్‌మెంట్ లెటర్‌గా చూపించాడు. బాధితుడి వద్ద నుంచి రూ.8లక్షలు కాజేసి ఉడాయించారు. ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్ అని తెలుసుకున్న భాదితుడు గోపాల్ దంపతులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బుధవారం పీర్జాదిగూడ కమాన్ వద్ద నిందితులు భూస ప్రవీన్,కిరన్ కుమార్ రెడ్డి,వంచ ప్రవీన్‌లను అదుపులోకి తీసుకుని ఒక కారు, మూడు సెల్‌ఫోన్లు, గ్రీన్ పెన్, కలర్ ప్రిటర్, ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఇది వరకు పలు కేసుల్లో జైలుకెళ్లి వచ్చివారని పోలీసులు తెలిపారు.


పోలీసుల అదుపులో నిందితులు

# మహాత్ముడికి ఘన నివాళి

### వాడవాడలా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు


కాప్రా సర్కిల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పలువురు నేతలు

మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉప్పల్/మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గాంధీజీ విగ్రహాలు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. పలు ప్రాంతాల్లో మహాత్మా గాంధీతో పాటు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను సైతం నిర్వహించారు.

– ఉప్పల్/మల్కాజిగిరి జోన్ బృందం









భూదేవినగర్, గౌతంనగర్‌లలో గాంధీ జయంతి వేడుకల్లో కార్పొరేటర్లు సబిత, సునీత, బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






మల్కాజిగిరి గాంధీ పార్కులో బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, కార్పొరేటర్లు శ్రవణ్, సునీతాయాదవ్


హబ్సిగూడలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి


మచ్చబొల్లారంలో కార్మికులను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, కార్పొరేటర్ రాజ్


గణేష్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు


జేజీఆర్ ఉన్నత పాఠశాలలో నివాళులర్పిస్తున్న గంగరాజు


నాచారంలో గాంధీ, చిత్రపటానికి నివాళ్లుర్పిస్తున్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్


వెంకట్‌రెడ్డినగర్‌లో పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న కార్పొరేటర్ చేతన


బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి


ఉప్పల్‌లో గాంధీ విగ్రహావిష్కరణలో మాట్లాడుతున్న గ్రామ పెద్దలు


గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పిస్తున్న శ్రీకాంత్‌గౌడ్ తదితరులు


హెచ్‌బీ కాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్


రామంతాపూర్‌లో మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

### చర్లపల్లి జైల్లో గాంధీ జయంతి



## చర్లపల్లి కేంద్ర కారాగరంలో..

**కుషాయిగూడ:** చర్లపల్లి కేంద్ర కారాగరం, చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి కోర్టు ఆవరణంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.


చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రంలో గాంధీ జయంతి వేడుకలు